# సంఖ్యా కాండము 6వ అధ్యాయము

## నాజీరగుటకు ఎవరైనను మ్రొక్కుకొనిన యెడల

1 మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను - నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుము. 2 పురుషుడేగాని స్త్రీయేగాని
యెహోవాకు నాజీరగుటకు ఎవరైనను మ్రొక్కుకొని తన్నుతాను ప్రత్యేకించుకొనిన యెడల వాడు ద్రాక్షరస మద్యములను మానవలెను.
3 ద్రాక్షారసపు చిరకనైనను మద్యపు చిరకనైనను త్రాగవలదు; ఏ ద్రాక్షారసమునైనను త్రాగవలదు; పచ్చివిగాని యెండినవిగాని
ద్రాక్షపండ్లను తినవలదు. 4 అతడు ప్రత్యేకముగా నుండు దినములన్నియు పచ్చికాయలేగాని పైతోలేగాని ద్రాక్షావల్లిని పుట్టినదేదియు తిన
వలదు. 5 అతడు నాజీరగుటకు మ్రొక్కుకొనిన దినములన్నిటిలో మంగలకత్తి అతని తలమీద వేయవలదు, అతడు యెహోవాకు తన్ను
తాను దినముల నెరవేరువరకు అతడు ప్రతిష్ఠితుడై తన తలవెండ్రుకలను ఎదుగనియ్యవలెను. 6 అతడు యెహోవాకు ప్రత్యేకముగానుండి
దినములన్నిటిలో ఏ శవమును ముట్టవలదు. 7 తన దేవునికి మీదు కట్టబడిన తలవెండ్రుకలు అతని తలమీద నుండును గనుక అతని
తండ్రిగాని తల్లిగాని సహోదరుడుగాని సహోదరిగాని చనిపోయినను వారినిబట్టి అతడు తన్నుతాను అపవిత్ర పరచుకొనవలదు. 8 అతడు
ప్రత్యేకముగా ఉండు దినములన్నియు అతడు యెహోవాకు ప్రతిష్ఠితుడుగా ఉండును. 9 ఒకడు అతని యొద్ద హఠాత్తుగా చనిపోవుట
వలన ప్రత్యేకముగా ఉండువాని తల అపవిత్రపరపబడిన యెడల అతడు పవిత్రపరపబడు దినమున, అనగా ఏడవ దినమున తనతల
గొరిగొంచుకొనవలెను. 10 ఎనిమిదవ దినమున అతడు రెండు తెల్లగువ్వలనైనను రెండు పావురపు పిల్లలనైనను ప్రత్యక్షపు గుడారము
యొక్క ద్వారమునొద్దనున్న యాజకునియొద్దకు తేవలెను. 11 అప్పుడు యాజకుడు ఒకదానితో పాపపరిహారార్థబలిని రెండవదానితో
దహనబలిని అర్పించి, వాడు శవము ముట్టుటవలన పాపియైనందున వాని నిమిత్తము ప్రాయశ్చిత్తముచేసి ఆ దినమున వాని తలను
పరిశుద్ధపరపవలెను. 12 మరియు తాను ప్రత్యేకముగా ఉండు దినములను మరల యెహోవాకు తన్ను ప్రత్యేకించుకొని అపరాధ
పరిహారార్థబలిగా ఏడాది గొఱ్ఱెపిల్లను తీసికొని రావలెను; తన వ్రతసబంధమైన తలవెండ్రుకలు అపవిత్రపరపబడెను గనుక మునుపటి
దినములు వ్యర్థమైనవి. 13 నాజీరు ప్రత్యేకముగా ఉండు దినములు నిండిన తరువాత వానిగూర్చిన విధియేదనగా, ప్రత్యక్షపు గుడారము
యొక్క ద్వారము నొద్దకు వానిని తీసికొని రావలెను. 14 అప్పుడతడు దహనబలిగాను నిర్దోషమైన యేడాది మగగొఱ్ఱెపిల్లను, పాపపరి
హారార్థబలిగాను నిర్దోషమైన యేడాది ఆడు గొఱ్ఱెపిల్లను, సమాధానబలిగాను నిర్దోషమైన యొక పొట్టేలును, 15 గంపెడు పొంగని పిండి,
అనగా గోధుమపిండి వంటలను నూనె కలిపిన గోధుమపిండితో చేసిన భక్ష్యములను నూనె పూసిన పొంగనిపూరీలను వాటి నైవేద్యమును
పానార్పణములను అర్పణముగా యెహోవా యొద్దకు తేవలెను. 16 అప్పుడు యాజకుడు యెహోవా సన్నిధికి వాటిని తెచ్చి అతని
నిమిత్తము పాపపరిహారార్థబలిని దహనబలిని అర్పింపవలెను. 17 యాజకుడు ఆ గంపెడు పొంగని భక్ష్యములతో ఆ పొట్టేలును
యెహోవాకు సమాధానబలిగా అర్పింపవలెను. 18 అప్పుడా నాజీరు ప్రత్యక్షపు గుడారము యొక్క ద్వారము నొద్ద తన వ్రతసబంధమైన
తన తలవెండ్రుకలు తీసికొని, సమాధానబలి ద్రవ్యము కిందనున్న అగ్నిలో వేయవలెను. 19 మరియు యాజకుడు ఆ పొట్టేలుయొక్క
వండిన జబ్బను ఆ గంపలోనుండి పొంగని యొక భక్ష్యమును పొంగని యొక పూరీని తీసికొని నాజీరు తన వ్రతసంబంధమైన
వెండ్రుకలు గొరికించుకొనిన పిమ్మట అతని చేతుల మీద వాటి నుంచవలెను. 20 తరువాత యాజకుడు యెహోవా సన్నిధిని అల్లా
డింపబడు బోరతోను ప్రతిష్ఠితమైన జబ్బతోను అది యాజకునికి ప్రతిష్ఠితమగును; తరువాత ఆ నాజీరు ద్రాక్షారసము త్రాగవచ్చును.
21 మ్రొక్కుకొనిన నాజీరు తన కలిమి కొలదిఇచ్చు దాని గూర్చినవిధజయు,అతడునాజీరై యున్నందున యెహోవాకుఅర్పింపవలసిన దాని
గూర్చియు విధియు ఇవే.తాను మ్రొక్కుకొనిన మ్రొక్కుబడి చొప్పున నాజీరును గూర్చిన విధిని బట్టి ఇదిమంతయు చేయవలెనని చెప్పుము.

**Numbers 6**: ***The law concerning the Nazarites.*** 6:1 And the LORD spake unto Moses, saying, 6:2 Speak unto the children of Israel, and say unto them, When either man or woman shall separate *themselves* to vow a vow of a Nazarite, to separate *themselves* unto the LORD: 6:3 He shall separate *himself* from wine and strong drink, and shall drink no vinegar of wine, or vinegar of strong drink, neither shall he drink any liquor of grapes, nor eat moist grapes, or dried. 6:4 All the days of his separation shall he eat nothing that is made of the vine tree, from the kernels even to the husk. 6:5 All the days of the vow of his separation there shall no razor come upon his head: until the days be fulfilled, in the which he separateth *himself* unto the LORD, he shall be holy, *and* shall let the locks of the hair of his head grow. 6:6 All the days that he separateth *himself* unto the LORD he shall come at no dead body. 6:7 He shall not make himself unclean for his father, or for his mother, for his brother, or for his sister, when they die: because the consecration of his God *is* upon his head. 6:8 All the days of his separation he *is* holy unto the LORD. 6:9 And if any man die very suddenly by him, and he hath defiled the head of his consecration; then he shall shave his head in the day of his cleansing, on the seventh day shall he shave it. 6:10 And on the eighth day he shall bring two turtles, or two young pigeons, to the priest, to the door of the tabernacle of the congregation: 6:11 And the priest shall offer the one for a sin offering, and the other for a burnt offering, and make an atonement for him, for that he sinned by the dead, and shall hallow his

head that same day. 6:12 And he shall consecrate unto the LORD the days of his separation, and shall bring a lamb of the first year for a trespass offering: but the days that were before shall be lost, because his separation was defiled. 6:13 And this *is* the law of the Nazarite, when the days of his separation are fulfilled: he shall be brought unto the door of the tabernacle of the congregation: 6:14 And he shall offer his offering unto the LORD, one he lamb of the first year without blemish for a burnt offering, and one ewe lamb of the first year without blemish for a sin offering, and one ram without blemish for peace offerings, 6:15 And a basket of unleavened bread, cakes of fine flour mingled with oil, and wafers of unleavened bread anointed with oil, and their meat offering, and their drink offerings. 6:16 And the priest shall bring *them* before the LORD, and shall offer his sin offering, and his burnt offering: 6:17 And he shall offer the ram *for* a sacrifice of peace offerings unto the LORD, with the basket of unleavened bread: the priest shall offer also his meat offering, and his drink offering. 6:18 And the Nazarite shall shave the head of his separation *at* the door of the tabernacle of the congregation, and shall take the hair of the head of his separation, and put *it* in the fire which *is* under the sacrifice of the peace offerings. 6:19 And the priest shall take the sodden shoulder of the ram, and one unleavened cake out of the basket, and one unleavened wafer, and shall put *them* upon the hands of the Nazarite, after *the hair of* his separation is shaven: 6:20 And the priest shall wave them *for* a wave offering before the LORD: this *is* holy for the priest, with the wave breast and heave shoulder: and after that the Nazarite may drink wine. 6:21 This *is* the law of the Nazarite who hath vowed, *and of* his offering unto the LORD for his separation, beside that *that* his hand shall get: according to the vow which he vowed, so he must do after the law of his separation.

## యాజకులు దీవింపవలసిన విధము

22 యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను – నీవు అహరోనుతోను అతని కుమారులతోను ఈలాగనుము. 23 – మీరు ఇశ్రా
యేలీయులను ఈలాగు దీవింపవలెను. 24 యెహోవా నిన్ను ఆశీర్వదించి నిన్ను కాపాడును గాక; 25 యెహోవా నీకు తన సన్నిధిని
ప్రకాశింపజేసి నిన్ను కరుణించునుగాక; 26 యెహోవా నీమీద తన సన్నిధికాంతి ఉదయింపజేసి నీకు సమాధానము కలుగజేయును
గాక. అట్లు వారు ఇశ్రాయేలీయులమీద నా నామమును ఉచ్చరించుటవలన నేను వారిని ఆశీర్వదించెదను.

***The form of blessing the people.*** 6:22 And the LORD spake unto Moses, saying, 6:23 Speak unto Aaron and unto his sons, saying, On this wise ye shall bless the children of Israel, saying unto them, 6:24 The LORD bless thee, and keep thee: 6:25 The LORD make his face shine upon thee, and be gracious unto thee: 6:26 The LORD lift up his countenance upon thee, and give thee peace. 6:27 And they shall put my name upon the children of Israel; and I will bless them.